# మాదిరి ప్రశ్న పత్రం

ప్రథమ సంవత్సరం

**పార్ట్- III తెలుగు ( ఐచ్ఛికం)**

**పేపర్ : I**

పద్య - గద్య - సాహితీ-కావ్య విమర్శ - ఛందోలంకారాలు

సమయం : 3 గంటలు మొత్తం మార్కులు : 100

సూచన : ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలోనే సమాధానాలు రాయాలి.

I. అ. కింది పద్యాల్లో ఒకదానికి సమాగ్రవ్యాఖ్య రాయండి 1 X 8 = 8 మార్కులు

1. చం॥ ఎడపక వాఙ్మనః క్రియల నేరికి నెగ్గొనరింప బూనరె
యేడలను దీనులం గరుణ యేర్పడ బ్రోవన చూతు రిచ్చచో
గడమ వడంగ నీకెదిరి కాంక్షితముల్ దుదిమట్ట దీర్తురె
క్కుడు మది గూర్తు రాశ్రితులకున్ విను మిన్నియు నార్యధర్మముల్.

2. ఉ॥ ఆళియు (చోలె నిప్పుడు వనాళి యమార్గమునం జరించు ని
న్నో లలితాంగి ! కాదనుచ్చఉన్నది మంద సమీరణంబునం
గ్రాలు ప్రవాళమంజరులు గమ్రకరంబుల విభ్రమంబుగా
బాల రసాల పుష్పరసపాయి వనప్రియ కంఠ హుంకృతిన్.

ఆ కింది పద్యాల్లో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి

1 X 4 = 4 మార్కులు

1. జలజాతాసనవాసవాది .... నుచిత వ్యాపారము ల్నేర్తురే ?
2. ఆకాశంబున నుండి శంభుని ............. వివేక భ్రష్ట సంపాతముల్

II. కింది వానిలో మూడింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

3 X 4 = 12 మార్కులు

1. ధర్మాత్ములు తమ సలిపెడు ధర్మక్రియ దప్పరెట్టి దశలందును.
2. ధరలో మరివిద్య బోల ధనములు గలవే
3. వీతు నతనికి వైశాఖ వేళలందు.
4. ఎఱుంగునే పనులకాపరి భావజు మర్మకర్మముల్
5. ఱాత జేసిరె యోరి ! కారాత నిన్ను
6. విద్య నెఱుంగని వాడు మర్త్యుడే

III. కింది వానిలో ఒకదానికి 25 పంక్తుల సమాధానం రాయండి

1 X 8 = 8 మార్కులు

1. కమలాకరుడు విద్యావంతుడైన విధము వివరించండి
2. దమయంతితో రాజహంస సంభాషించిన విధము వివరించండి.
3. కిరాతుడు పరివర్తన మొందిన విధానాన్ని తెలపండి.

IV. కిందివానిలో రెండిటికి సంగ్రహ సమాధానాలు రాయండి

2 X 4 = 8 మార్కులు

1. ఎర్రన రసపోషణ
2. తెలుగు గొప్పదనాన్ని కమలాకరుడు ప్రశంసించిన రీతి
3. సత్యభామ కోపాన్ని పొగొట్టడానికి శ్రీకృష్ణుడు ఏమని ప్రతిజ్ఞ చేసెను ?
4. కార్యసాధకుని ప్రవర్తన ఏ విధంగా ఉంటుంది ?

V. కింది వానిలో ఒకదానికి 25 పంక్తుల సమాధానం రాయండి

1 X 8 = 8 మార్కులు

1. ఎదుటి శక్తిని గణింపక ప్రల్లదములాడు వారికి వచ్చు కష్టాలను గురించి హిరణ్యగర్భుడు చెప్పిన కథలురాయండి.
2. త్యాగయ్య కృతుల్లో కనిపించే రామ ప్రాశస్త్యాన్ని వివరించండి
3. వ్యావహారికోద్యమం కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషి

VI. కింది వానిలో రెండిటికి సంగ్రహ సమాధానాలు రాయండి

2 X 4 = 8 మార్కులు

1. కృష్ణదేవరాయల సర్వమత సమానత్వాన్ని వివరించండి.
2. కవయిత్రి వేంకమాంబ పూర్వ జీవితాన్ని తెలపండి.
3. రామమూర్తి సవరజాతికి చేసిన సేవ.
4. కైఫియత్ ప్రయోజనాలను తెలపండి.

VII. కింది వానిలో రెండిటికి సమాదానాలు రాయండి

2 X 6 = 12 మార్కులు

1. కావ్య నిర్వచనాలను వివరించండి.
2. కావ్యహేతువులను పేర్కొని విరించండి
3. కావ్యప్రయోజనాలను వివరించండి
4. కావ్య భేదాలను వివరించండి.



VIII. కింది వానిలో రెండిటికి సమాధానాలు రాయండి

2 X 6 = 12 మార్కులు

1. విమర్శ లక్షణాలు వివరించండి.
2. విమర్శకుని లక్షణాలను తెలపండి
3. విమర్శ భేదాలను వివరించండి
4. విమర్శ ప్రయోజనాలను వివరించండి.

IX. అ. కింది వానిలో ఒకదానిని లక్ష్యలక్షణ సమన్వయం చేయండి

1 X 5 = 5 మార్కులు

1. ముక్త పదగ్రస్తము
2. రూపకము
3. అప్రస్తుత ప్రశంస

ఆ. కింది పద్యంలో అలంకారాన్ని గుర్తించి, సమన్వయం చేయండి

1 X 5 = 5 మార్కులు

కం॥ చుట్టములకు దలిదండ్రుల
కెట్టియెడం బ్రియయు నెఱపనెడపని చదువుల్
గట్టిగ నెఱుగని పుత్రుడు
పుట్టుట కులమునకు దెవులు పుట్టుట చుమ్మీ

X. అ. కింది వానిలో ఒకదానికి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి

1 X 5 = 5 మార్కులు

1. మత్తేభం
2. ద్విపద
3. ఆట వెలది

ఆ. కింది పద్య పాదానికి ఛందోనామము గుర్తించి, గణవిభజన చేయండి

1 X 5 = 5 మార్కులు

యతి ప్రాసలను గుర్తించండి.
భారతీ దేవి ముంజేతి పలుకు జిలుక